కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -101 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 19-04-2026 ఆదివారం పేజీలు : 6

# రాజకీయ అస్త్రంగా కాళేశ్వరం

## 20న మేడిగడ్డకు సీఎం రేవంత్ రాక



- బ్యారేజీల పరిశీలనకు ఏర్పాట్లు
- కాటారం సభకు భారీ సన్నాహాలు
- రైతు భరోసా నిధుల విడుదల
- రెండు పార్టీల పోటా పోటీ పర్యటనలు
- జగిత్యాలలో బీఆర్ఎస్ కౌంటర్ సభ
- కాళేశ్వరం పై ఆరోపణలు-ప్రతిఆరోపణలు
- భద్రతపై పోలీసులు అప్రమత్తం
- ఎన్నికల అస్త్రంగా ప్రాజెక్టు వినియోగం

**న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్):** కాళేశ్వరం ప్రాజెక్టు మళ్లీ రాజకీయ దుమారం రేపుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మళ్లీ చర్చకు తెరలేపింది. పోటా పోటీగా కాళేశ్వరం పర్యటనకు రెండు పార్టీలు సిద్ధం కావడంతో రాజకీయ ఉత్కంఠ రేపుతుంది. సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించేందుకు ఈ నెల 20న వస్తున్నారు. సీఎంతో పాటు మంత్రులు హాజరు కానుండడంతో పాటు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. దీనికి రెండు రోజుల ముందే బీఆర్ఎస్ నేతలు పర్యటన ఉండడంతోపాటు అదే రోజు జగిత్యాలలో బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభలో కేసీఆర్ కూడా పాల్గొంటుండటంతో కాళేశ్వరం మళ్లీ రాజకీయ అస్త్రంగా మారుతుంది.

20న సీఎం రాక..

సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 20న భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. కాళేశ్వరానికి సంబంధించి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలిస్తారు. మేడిగడ్డ వద్ద అధికారులతో సమీక్షిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సభ వేదికగా పలు కీలక అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించనున్నారు. అదే రోజు రైతు భరోసా రెండో విడత నిధులను కూడా విడుదల చేయనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రాజెక్టుకు సంబంధించిన బ్యారేజీల పరిశీలనతో పాటు బహిరంగ సభ ఏర్పాట్లను చూస్తున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు కాటారంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం బ్యారేజీలను పర్యవేక్షించి పలు పథకాలకు కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనుండటంతో భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. బహిరంగ సభకు భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలతో పాటు ఉమ్మడి జిల్లాలకు చెందిన నేతలు కూడా హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జగిత్యాలలో అదేరోజు జరిగే బీఆర్ఎస్ సభకు కౌంటర్ గా పలు ఆరోపణలు చేసే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులకు సిద్ధమవుతున్న ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లను చేస్తుంది. సైటును పరిశీలించి అక్కడే సమీక్షించి పనులను వేగవంతం చేసే విధంగా సీఎం అధికారులను ఆదేశించనున్నారు.

మంథని మండలంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులపైన కూడా సీఎం మాట్లాడే అవకాశం ఉంది. కాళేశ్వరం వేదికగానే ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పలు దఫాలు బ్యారేజీలను పరిశీలించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ప్రకటించడంతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్లి అధికారంలోకి వచ్చారు. జయంత్ ఘోష్ కమిషన్ ను నియమించి కాళేశ్వరం పై పూర్తి వివరాలు తీసుకొని చర్యలకు ఉపక్రమించారు.

మిగతాది 2 లో

# రవాణా శాఖలో 'వాహన్' సందడి..

## ఇక అంతా డిజిటల్ మయం!




**న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణ రవాణా శాఖలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాహన సేవలను మరింత సరళీకృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఇన్ ఫర్ మెటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) సహకారంతో ప్రవేశపెట్టిన వాహన్ పోర్టల్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్నది. ప్రస్తుతం ఈ పోర్టల్ సేవలు దశలవారీగా స్టెబిలైజ్ అవుతుండటంతో వచ్చే 15 రోజుల్లో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

# బడ్జెట్ సమావేశాలు ముగింపు..

## లోక్‌సభ నిరవధిక వాయిదా




# ప్రజలను మోసం చేయకండి

## పవన్ కళ్యాణ్‌కు ప్రకాష్ రాజ్ గట్టి కౌంటర్!




**న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్):** మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అంశంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం పతాక స్థాయికి చేరుకుంది.చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే చారిత్రక అవకాశాన్ని ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నాయని, కేవలం రాజకీయ లెక్కల కోసమే దేశాభివృద్ధిని పక్కన పెట్టాయని పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

# త్వరలోనే పరిషత్ ఎన్నికలు

## ఓటర్ల మ్యాపింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశాలు!




న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్): రాష్ట్రంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతున్న ది. ఈ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం (టీజీ ఎస్ఈసీ) కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందిన తాజా ఓటర్ల జాబితా డాటా ఆధారంగా గ్రామ పంచాయ తీ వార్డులవారీగా ఓటర్ల మ్యాపింగ్ చేయాలని ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

జడ్పీ సీఈవోలు, డీపీవోలు, ఎంపీడీవోలు యుద్ధప్రతిపాదికన ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 ఫిబ్రవరి 5 నాటి కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా డాటా ఆధారంగా మండలాల వారీగా జాబితాలను రూపొందించాలని ఎస్ఈసీ ఆదేశించింది. ఈ జాబితాలను గ్రామ పంచాయతీ వార్డు రోల్స్‌కు మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది.

ఈ నెల 23లోగా నివేదిక

కొత్త డాటాను పాత జాబితాలతో పోల్చి చూసినప్పుడు ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే, వాటిని గుర్తించి ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది.

# దక్షిణాదిపై విపక్షాల దెబ్బ

## జనాభా లెక్కలతో రాష్ట్రాలకు అన్యాయం!




**న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్):** దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాల తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ పెట్టారు.

ఆర్టికల్ 81.. పెరగనున్న ఇబ్బందులు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య లోక్‌సభ స్థానాల పంపిణీ ప్రస్తుతం ఫ్రీజ్‌లో (నిలుపుదల) ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ఒకవేళ రాజ్యాంగ సవరణ బిల్లులు అమలులోకి రాకపోతే.. 2026 జనగణన తర్వాత కేవలం జనాభా ప్రాతిపదికన స్థానాలను నిర్ణయించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం వ్యతిరేకం కాదు

## : సీఎం రేవంత్ సంచలన ప్రకటన




**న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్):** 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు. మధ్యాహ్నం ఢిల్లీలోనే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కీలక ప్రకటన చేశారు.

# మహిళా బిల్లుపై విపక్షాల విద్రోహం

- ఆడబిడ్డలంటే కాంగ్రెస్ కూటమికి అంత చులకనా?
- 33% రిజర్వేషన్ కలని చిదిమేయడం నేరం
- దక్షిణాదికి అన్యాయం జరగదని ప్రధాని హామీ ఇచ్చినా విపక్షాల కుట్ర
- మహిళా ద్రోహులకు డిపాజిట్లు కూడా దక్కనివ్వకండి




## ప్రజాస్వామ్య చరిత్రలో 'బ్లాక్ డే'

నిడదవోలు (తూర్పు గోదావరి జిల్లా): "భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నిన్నటి రోజు ఒక 'బ్లాక్ డే'. దేశ జనాభాలో సగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33 శాతం వాటా దక్కకుండా కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు అడ్డుకోవడం జాతికి చేసిన ద్రోహం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మోకాలడ్డటాన్ని నిరసిస్తూ తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు చేపట్టిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. మహిళా సాధికారతే లక్ష్యంగా 2029 నాటికి రిజర్వేషన్లు అమలు కావాలన్న సదుద్దేశంతో కేంద్రం సవరణ బిల్లు తెచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. "ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని మన సంస్కృతి చెబుతోంది. కానీ దానికి భిన్నంగా పార్లమెంటులో విపక్షాలు వ్యవహరించాయి. 33 శాతం మంది మహిళలను ప్రజాప్రతినిధులుగా చూడాలని మేమంతా ఆశిస్తే, కావాలనే 2/3 వంతు మెజారిటీ రాకుండా అడ్డుకుని ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు" అని ఆయన మండిపడ్డారు.

దక్షిణాది రాష్ట్రాలకు లేదా చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ విపక్షాలు లేనిపోని సాకులు సృష్టించాయని ముఖ్యమంత్రి విమర్శించారు.

# రవాణా శాఖలో 'వాహన్' సందడి.. ఇక అంతా డిజిటల్ మయం!

మొదటి పేజీ తరువాయి

కొద్దిరోజులుగా ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ డిజిటల్ వ్యవస్థలో ఇప్పటికే కీలక మైలురాళ్లను అధిగమించినట్టు రవాణా శాఖ తెలిపింది. కొత్త వాహనాలకు తాత్కాలిక రిజిస్ట్రేషన్(టీఆర్) ప్రక్రియ విజయవంతంగా సాగుతున్నది. దీనికి సంబంధించిన మాడ్యూల్ ప్రస్తుతం పూర్తిస్థాయిలో సేవలకు సిద్ధమైందని అధికారులు తెలిపారు. శాశ్వత రిజిస్ట్రేషన్(పీఆర్) సైతం క్రమంగా వేగం పుంజుకుందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2200 వాహనాలకు శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్లను కేటాయించారు. మరోవైపు ప్రత్యేక నంబర్ల కోసం నిర్వహించే వేలం పాటలనూ ఆన్‌లైన్ చేశారు. ఇప్పటివరకు 858 వేలం పాటలు విజయవంతంగా ముగిశాయి. దీనివల్ల పారదర్శకత పెరగడమే కాకుండా పైరవీలకు తావులేకుండా పోయింది.

ఎన్ఐసీ పర్యవేక్షణ

సాంకేతిక కారణాలతో అక్కడక్కడ చిన్నపాటి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ వాహన్ పోర్టల్ పనితీరును ఎన్ఐసీ బృందం నిరంతరం పర్యవేక్షిస్తున్నది. మిగిలిన మాడ్యూల్స్‌ను కూడా అనుసంధానించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మరో రెండు వారాల్లో వ్యవస్థ మొత్తం స్థిరపడితే పౌరులు ఎలాంటి అంతరాయం లేకుండా ఇంటి నుంచే రవాణాశాఖ సేవలను పొందే వీలుంటుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. డిజిటలైజేషన్ వైపు మళ్ళుతున్న క్రమంలో సాంకేతిక మార్పులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏర్పడిన జాప్యాన్ని భరించిన వాహన డీలర్లు, ప్రజలకు రవాణాశాఖ కృతజ్ఞతలు తెలిపింది. ప్రజలకు మరింత జవాబుదారీతనంతో సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కొత్త వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని.. ఈ ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు తలెత్తాయని రవాణాశాఖ అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ బాధ్యతగా పేర్కొన్నారు.

# బడ్జెట్ సమావేశాలు ముగింపు.. లోక్‌సభ నిరవధిక వాయిదా



న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్): భారత పార్లమెంట్‌లో జనవరి 28న ప్రారంభమైన 2026-27 బడ్జెట్ సమావేశాలు శనివారంతో ముగిశాయి. ఈ సమావేశాలు భారత రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ. 53.47 లక్షల కోట్ల వ్యయంతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలకు ఇందులో పెద్దపీట వేశారు. సమావేశాల చివరి దశలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం, విపక్షాల మధ్య జరిగిన పోరు ఈ సెషన్‌కు కేంద్రబిందువుగా నిలిచింది. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 ద్వారా అమరావతి రాజధానిగా మరింత స్పష్టత లభించగా, వ్యాపార లావాదేవీల సరళీకరణ కోసం జన్ విశ్వాస్ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

అయితే 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన చర్చల సమయంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గుతుందనే ఆందోళనతో విపక్షాలు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించాయి. దీంతో సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. దీంతో డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది. మూడో రోజు శనివారం స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో మూడో రోజు ఎటువంటి చర్చలు లేకుండా సభ వాయిదా పడింది. దీంతో సుమారు మూడు నెలల పాటు సాగిన ఈ సుదీర్ఘ బడ్జెట్ సమావేశాలు అధికారికంగా ముగిశాయి.

# ప్రజలను మోసం చేయకండి పవన్ కళ్యాణ్‌కు ప్రకాష్ రాజ్ గట్టి కౌంటర్!

మొదటి పేజీ తరువాయి



మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన 'నారీ శక్తి వందన్ అధినియం' విఫలం కావడానికి ప్రతిపక్షాల తీరే కారణమని, వారికి మహిళల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అయితే పవన్ వ్యాఖ్యలపై ప్రకాష్ రాజ్ స్పందిస్తూ.. మోదీని ప్రసన్నం చేసుకోవడం కోసం ప్రజలకు అబద్ధాలు చెప్పవద్దని కౌంటర్ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే ఆమోదం పొందిందని, దానిని అమలు చేసే అధికారం పూర్తిగా ప్రభుత్వం చేతిలోనే ఉందని ఆయన గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్ల నెపంతో కేంద్రం తీసుకురావాలని చూస్తున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిపోతుందని, దీనిపై పవన్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రకాష్ రాజ్ ప్రశ్నించారు. మిమ్మల్ని డిప్యూటీ సీఎంగా గెలిపించిన ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర హక్కులను పణంగా పెట్టవద్దని హితవు పలికిన ఆయన, ఈ అంశంపై తనతో చర్చకు సిద్ధమా అంటూ #justasking హ్యాష్ ట్యాగ్‌తో పవన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఒకవైపు ఎన్డీయే భాగస్వామిగా కేంద్రాన్ని పవన్ సమర్థిస్తుండగా, మరోవైపు దక్షిణాది ప్రయోజనాల కోసం ప్రకాష్ రాజ్ ఆయనను నిలదీయడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది.

# కర్ణాటకలో బర్డ్ ఫ్లూ కేసు.. వేల సంఖ్యలో కోళ్లు ఖననం



న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్): కర్ణాటకలో ఈ ఏడాది తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. బెంగళూరు శివారు ప్రాంతమైన హెసరఘట్ట సమీపంలో ముథూర్ గ్రామంలోని ఒక కోళ్ల ఫారమ్‌లో ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (హెచ్5ఎన్1) వైరస్‌ను గుర్తించారు. ఏప్రిల్ 14న ఆ ఫారమ్‌లోని కోళ్లకు నిర్వహించిన ప్రాథమిక పరీక్షల సమయంలో బర్డ్ ఫ్లూ కేసు నిర్ధారణ అయ్యింది. కాగా, పశుసంవర్ధక, ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించారు. వైరస్ వ్యాప్తి నివారణకు తక్షణ చర్యలు చేపట్టారు. ఏప్రిల్ 15న ఆ ఫారమ్‌లో ఉన్న మొత్తం 7,444 కోళ్లను చంపి పెద్ద గొయ్యి తీసి పూడ్చిపెట్టారు. 14,788 గుడ్లు, 2,250 కిలోల పౌల్ట్రీ ఫీడ్‌ను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించారు. 10 మంది పౌల్ట్రీ కార్మికులను క్వారంటైన్‌లో ఉంచారు. మరోవైపు ఆ ప్రాంతాన్ని 'ఇన్‌ఫెక్టెడ్ జోన్'గా అధికారులు ప్రకటించారు. సమీప ప్రాంతాల్లోనూ నిఘాను ముమ్మరం చేశారు. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రాజకీయ అస్త్రంగా కాళేశ్వరం..20న మేడిగడ్డకు సీఎం రేవంత్ రాక

మొదటి పేజీ తరువాయి



ఎన్నికల నినాదంగా మారి అధికారంలోకి తెచ్చిన కాంగ్రెస్ మరోదఫా ఆ ప్రాజెక్టు వేదికగానే ముందుకు పోతుంది. మంథని నియోజకవర్గంలో జరుగుతున్న ఈ సభను విజయవంతం చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సభ విజయవంతం కోసం కృషి చేస్తున్నారు. అధికారులతో సమీక్షిస్తూనే పలు ఏర్పాట్లు చేస్తున్నారు.

జగిత్యాలలో బీఆర్ఎస్ సభ..

జగిత్యాలలో ఈనెల 20న సభ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు సీఎం పర్యటనకు రెండు రోజుల ముందే కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈ బ్యారేజీలను పరిశీలించనున్నారు. మోటారు పనుల పరిశీలనతో పాట పలు అంశాలపై దృష్టి పెట్టనున్నారు. సీఎం పర్యటనకు రెండు రోజుల ముందే పోటీగా పర్యటనకు వస్తుండటంతో ఉత్కంఠ రేపుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సమాయత్తం అవుతుండటంతో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. రెండు పార్టీల మధ్యన ఉద్రిక్తలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగానే ఏర్పాట్లను చేస్తున్నారు. పోలీసులు దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోటా పోటీగా వస్తుండటంతో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టును తేవడంతోనే తెలంగాణ సస్యశ్యామలమైందని బీఆర్ఎస్ నేతలు ప్రకటిస్తుండగా భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

ఎన్నికల రెండు పార్టీలకు ప్రధాన అస్త్రంగా ఉన్న కాళేశ్వరం మళ్లీ భారీ చర్చలకు రెండు పార్టీల నేతల పర్యటనతో మొదలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం ఉపయోగపడకుండా పార్టీలకు మాత్రం రాజకీయ అస్త్రంగా మారింది. బీఆర్ఎస్ హయాంలో భారీ ఎత్తున ఈ ప్రాజెక్టుపై పెట్టుబడులు పెట్టగా బ్యారేజీలను అనుసంధానంగా నిర్మించారు. వాటి ఆధారంగా నీటిని మళ్లించారు. గోదావరి నుంచి నీటిని ఎత్తిపోసి రంగారెడ్డి జిల్లా వరకు తరలిస్తున్నారు. కాళేశ్వరం వద్ద మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడంతో నీటిని ఎత్తలేదు. మోటార్ల వినియోగం చేయలేదు. ప్రస్తుతం మరమ్మతులకు సిద్ధమవుతున్న ప్రభుత్వం రాజకీయ వేదికగా కాంగ్రెస్ పార్టీ నేతలు వినియోగిస్తున్నారు. కౌంటర్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ నేతలు పర్యటన జరుపుతున్నట్లు తెలుస్తోంది. రెండింటి నిర్ణయం ఎలా ఉన్నా మరోసారి రాష్ట్ర వ్యాప్త చర్చకు ప్రాజెక్టు వేదికగా మారింది.

# త్వరలోనే పరిషత్ ఎన్నికలు

## ఓటర్ల మ్యాపింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశాలు!

న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్): రాష్ట్రంలో మం డల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతున్న ది. ఈ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం (టీజీ ఎస్ఈసీ) కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందిన తాజా ఓటర్ల జాబితా డాటా ఆధారంగా గ్రామ పంచాయ తీ వార్డులవారీగా ఓటర్ల మ్యాపింగ్ చేయాలని ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

జడ్పీ సీఈవోలు, డీపీవోలు, ఎంపీడీవోలు యుద్ధప్రతిపాదికన ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 ఫిబ్రవరి 5 నాటి కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా డాటా ఆధారంగా మండలాల వారీగా జాబితాలను రూపొందించాలని ఎస్ఈసీ ఆదేశించింది. ఈ జాబితాలను గ్రామ పంచాయతీ వార్డు రోల్స్‌కు మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది.

ఈ నెల 23లోగా నివేదిక

కొత్త డాటాను పాత జాబితాలతో పోల్చి చూసినప్పుడు ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే, వాటిని గుర్తించి ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో, ఓటర్ల విభజనతోపాటు వార్డుల వారీగా స్పష్టమైన ఓటర్ల జాబితా సిద్ధం కావడం అత్యవసరం. పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో ఓటర్ల సంఖ్యను కచ్చితంగా నిర్ధారించడం ద్వారా ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం కానున్నది. ఎస్ఈసీ తాజా ఆదేశాలతో జిల్లాల్లోని ఎన్నికల యంత్రాంగం, పంచాయతీరాజ్ అధికారులు ఓటరు లిస్టు మ్యాపింగ్ ప్రక్రియలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. ఇక జిల్లా, మండల పరిషత్ ఎన్నికలే మిగిలాయి. ఓటర్ల జాబితా అప్‌డేట్ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన చేపడుతుండటంతో త్వరలోనే రాష్ట్రంలో పరిషత్ ఎన్నికల నగారా మోగుతుందనే ప్రచారం జోరుగా సాగుతున్నది.

# ఇది ప్రజాస్వామ్య విజయం.. అధికార పార్టీ కుట్రలను తిప్పికొట్టామన్న ప్రియాంకాగాంధీ



న్యూస్ డెస్క్, 18 ఏప్రిల్ (బిఎన్ఎస్): శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర పన్నిందని.. ఆ కుట్రను ప్రతిపక్షాలు తిప్పికొట్టాయని వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై ఢిల్లీలో మీడియాతో ప్రియాంకాగాంధీ మాట్లాడారు. విపక్షాలన్నీ ఏకమైతే ప్రభుత్వానికి ఓటమి తప్పదని నిన్నటి ఘటనతో రుజువైందన్నారు. ప్రజాస్వామ్యం గెలిచిందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఇతర బిల్లులు కలపకుండా.. 2023లో ఆమోదం పొందిన బిల్లునే తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని కేంద్రం కుట్ర చేసిందని ఆరోపించారు. దేశం మారింది.. ప్రజలు అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటే మాత్రం పరిస్థితులు ఇలానే ఉంటాయని సూచించారు.

తమిళనాడు, బెంగాల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం హడావిడిగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసిందన్నారు. సమావేశాల తర్వాత అజెండాను ప్రకటించదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును సాకుగా చూపించి డీలిమిటేషన్ బిల్లును ఆమోదించి స్వప్రయోజనాలను పొందాలని చూసిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని మహిళా వ్యతిరేకులుగా చిత్రీకరించాలని బీజేపీ చూస్తోందని పేర్కొన్నారు.

ఈనెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కేంద్రం ఏర్పాటు చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు నారీశక్తి వందన్ చట్టసవరణ, డీలిమిటేషన్ బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టింది. దాదాపు 22 గంటల పాటు చర్చ చేపట్టిన తర్వాత ఓటింగ్ నిర్వహించింది. అనుకూలంగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఓట్లు వేశారు. మూడింట రెండొంతుల మెజార్టీ లేకపోవడంతో బిల్లులు వీగిపోయినట్లుగా స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. దీంతో బిల్లులు వెనక్కి తీసుకుంటున్నట్లుగా కేంద్రం తెలిపింది.

# దక్షిణాదిపై విపక్షాల దెబ్బ జనాభా లెక్కలతో రాష్ట్రాలకు అన్యాయం!

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి చేస్తే నష్టపోవాలా?

కుటుంబ నియంత్రణ పాటించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలకు ఇది పెను శాపంగా మారుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. "మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ఫెడరల్ సమతుల్యతపై నేరుగా దాడి చేయడమే" అని విమర్శించారు. జనాభా నియంత్రణలో విఫలమైన రాష్ట్రాలకు ఎక్కువ రాజకీయ బలం చేకూరి, బాధ్యతగా వ్యవహరించిన రాష్ట్రాలు నష్టపోవడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక తప్పిదానికి ప్రతిపక్ష పార్టీలే బాధ్యత వహించాలని మంత్రి లోకేశ్ అన్నారు.

# మహిళా బిల్లుపై విపక్షాల విద్రోహం ప్రజాస్వామ్య చరిత్రలో 'బ్లాక్ డే'

మొదటి పేజీ తరువాయి




"సీట్లు 50 శాతం పెరుగుతాయని, ఎవరికీ అన్యాయం జరగదని స్వయంగా ప్రధాని, హోంమంత్రి హామీ ఇచ్చారు. ఏపీలో కూడా సీట్లు పెరిగే అవకాశం ఉండేది. కానీ కేవలం రాజకీయ పంతం కోసం బిల్లును వీగిపోయేలా చేయడం శోచనీయం" అని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లోనే టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్లపై తీర్మానం చేసిందని ఆయన గుర్తు చేశారు.

ప్రతి ఇంటికీ విపక్షాల ద్రోహాన్ని తీసుకెళ్తాం

మహిళల ఓట్లు కావాలి కానీ, మహిళలు చట్టసభల్లోకి వస్తే చూడలేరా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ విద్రోహంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను, ముఖ్యంగా మహిళలను చైతన్యం చేస్తామని ప్రకటించారు.


ఈ పోరాటంపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మాట్లాడానని, ఎన్డీఏ పక్షాలతో పాటు ఇతర పార్టీలు కూడా కలిసి రావాలని కోరారు.

"మహిళలంతా బయటకు వచ్చి ఈ దుర్మార్గాన్ని నిరసించాలి. ఆడబిడ్డల ఎదుగుదలను అడ్డుకున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా బుద్ధి చెప్పాలి" అని పిలుపునిచ్చారు.

నిడదవోలులో జరిగిన ఈ నిరసన కేవలం ఆరంభం మాత్రమేనని, మహిళా రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం వ్యతిరేకం కాదు : సీఎం రేవంత్ సంచలన ప్రకటన

మొదటి పేజీ తరువాయి



బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కానేకాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు. ఎన్డీఏ మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకున్నామని, మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని సీఎం రేవంత్ తెలిపారు. రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని మార్చివేసి ఉండేదన్నారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, తాము అందుకు వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు.

దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నాది..

రాజకీయ అధికారం బీజేపీ దగ్గరున్నా.. ఆర్థిక వనరులు మాత్రం రాష్ట్రాల నుంచే అందుతున్నాయని గుర్తుచేశారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల లోపు 2023 నాటి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే.. అందుకు మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని, సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండికూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. అందుకోసం దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత తానే తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై తమకూ చిత్తశుద్ధి ఉందని, ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలో తేలుతుందన్నారు. కానీ మహిళా రిజర్వేషన్లలోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని డిమాండ్ చేశారు. సోమవారమే పార్లమెంటులో ఆమోదించి, సోమవారం నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించారు.

మా మధ్య చిచ్చు పెట్టకండి..

డీలిమిటేషన్ పేరుతో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టొద్దని ప్రధాని నరేంద్రమోదీని కోరారు. తమకు రాజకీయాలకంటే దేశమే ముఖ్యమని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ఓటు హక్కు తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ లాంటి గొప్పనేతలు దేశాన్ని నడిపించారని, బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఇప్పటివరకూ మహిళలకు దక్కలేదని పోల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు. డీలిమిటేషన్ తో పార్లమెంట్ సీట్లను 850కు పెంచి.. బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని పెద్దకుట్ర పన్నిందని రేవంత్ ఆరోపించారు.

# కొల్లూరు భూముల సంగ్రామం

## మెసారా ఇన్ ఫ్రా నేతృత్వంలో ప్లాట్ యజమానుల సమిష్టి ముందడుగు

MESARA Infra Developers Limited

హైదరాబాద్ పరిసరాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొల్లూరు ప్రాంతం ప్రస్తుతం భూముల హక్కుల అంశంతో మళ్లీ వార్తల్లో నిలిచింది. గతంలో చట్టబద్ధంగా జరిగిన ప్లాట్ల విభజన, ఆ తర్వాత జరిగిన అమ్మకాలు అన్నీ సరైన విధానంలో జరిగినప్పటికీ, కాలక్రమేణా ఏర్పడిన ఆక్రమణలు సమస్యకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో అసలైన ప్లాట్ యజమానులు తమ హక్కులను రక్షించుకునేందుకు సమిష్టిగా ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా మెసారా ఇన్ ఫ్రా నాయకత్వంలో వారు ఒకే దిశగా కదలడం ఈ వ్యవహారానికి కొత్త మలుపు తీసుకువస్తోంది. ఈ ఐక్యతతో సమస్యకు చట్టబద్ధ పరిష్కారం సాధ్యమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మెసారా ఇన్ ఫ్రా -- విశ్వాసానికి ప్రతీక

ప్లాట్ యజమానులకు ఒకే వేదికను కల్పిస్తోంది

చట్టబద్ధ పరిష్కార మార్గాలను సూచిస్తోంది

సమస్యను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది

Mesara Infra సంస్థ ప్రస్తుతం ప్లాట్ యజమానులకు ఒక నమ్మకమైన ఆధారంగా నిలుస్తోంది. గతంలో విడివిడిగా పోరాడిన యజమానులు ఇప్పుడు ఒక సమిష్టి వేదిక అవసరాన్ని గుర్తించి ఈ సంస్థతో కలుస్తున్నారు. ప్రతి యజమాని సమస్యను వేరుగా కాకుండా ఒక సమగ్ర దృక్పథంతో పరిష్కరించాలనే ప్రయత్నం జరుగుతోంది. ఇది యజమానుల్లో విశ్వాసాన్ని పెంచుతోంది.

సంస్థ పారదర్శక విధానాలు, చట్టబద్ధ మార్గాలపై దృష్టి పెట్టడం యజమానులను ఆకర్షిస్తోంది. ఎలాంటి అవాంఛిత మార్గాలను అనుసరించకుండా, సరైన ఆధారాలతో ముందుకు సాగడం ప్రత్యేకతగా నిలుస్తోంది. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు క్రమబద్ధ చర్యలు తీసుకుంటోంది. దీనివల్ల ప్లాట్ యజమానులు మెసారా ఇన్ ఫ్రా వెంట నడవాలని నిర్ణయించుకుంటున్నారు.

నాయకత్వం పై నమ్మకం -- సుబ్బారెడ్డి పాత్ర

విలువలకు కట్టుబడి ఉన్న నాయకత్వం

విద్యావేత్తగా సామాజిక బాధ్యత

చట్టపరమైన దృక్పథంతో ముందుకు సాగడం

మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వం ఈ ఉద్యమానికి ప్రధాన బలం. ఆయనకు ఉన్న విద్యా రంగ అనుభవం, సమాజ సేవా దృక్పథం ప్లాట్ యజమానులకు ధైర్యాన్ని ఇస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పటికీ విలువలను పాటిస్తూ ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ విధానం యజమానుల్లో విశ్వాసాన్ని పెంచింది.

ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు చట్టపరంగా బలంగా ఉండటం కూడా ఒక ముఖ్య కారణం. వివాదాస్పద మార్గాలకు దూరంగా ఉండి, న్యాయపరమైన పరిష్కారాలపై దృష్టి పెట్టడం యజమానులకు నమ్మకం కలిగిస్తోంది. సమస్యను సమగ్రంగా అర్థం చేసుకుని ముందుకు తీసుకెళ్లే నాయకుడిగా ఆయన నిలుస్తున్నారు. అందువల్ల ఆయన నాయకత్వంలోనే ముందుకు సాగాలని యజమానులు నిర్ణయించారు.

సమిష్టి కదలిక -- యజమానుల ఐక్యత

వ్యక్తిగత పోరాటం నుంచి సమిష్టి దిశగా మార్పు

సమావేశాలు, చర్చలు, సమన్వయం

ఒకే వేదికపైకి చేరిన యజమానులు

ప్లాట్ యజమానులు గతంలో విడివిడిగా చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలితం ఇవ్వలేదు. ఈ అనుభవంతో ఇప్పుడు వారు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరాన్ని గుర్తించారు. సమిష్టిగా కదలితేనే తమ హక్కులను రక్షించుకోవచ్చని భావిస్తున్నారు. ఈ ఐక్యత వల్ల వారి వాదన మరింత బలపడుతోంది.

మెసారా ఇన్ ఫ్రా ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించడం, పత్రాలను సమీకరించడం, చట్టపరమైన చర్యలను సమన్వయం చేయడం జరుగుతోంది. ప్రతి యజమాని తన సమస్యను సమిష్టి సమస్యగా భావించి ముందుకు వస్తున్నారు. ఈ విధంగా ఏర్పడిన ఐక్యతే ఈ పోరాటానికి ప్రధాన బలం అవుతోంది.

చట్టబద్ధ విభజన -- 1984 నిర్ణయాత్మక దశ

భూముల విభజన చట్టబద్ధంగా జరిగింది

రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా అమ్మకాలు

స్పష్టమైన యాజమాన్య హక్కుల ఏర్పాట్లు

1984లో జరిగిన ప్లాట్ల విభజన పూర్తిగా చట్టబద్ధమైన ప్రక్రియగా నిలిచింది. అప్పటి భూస్వాములు తమ భూములను స్పష్టంగా విభజించి, ప్రతి భాగానికి హక్కులను నిర్ణయించారు. ఈ విభజన ఆధారంగానే తరువాతి ప్లాట్ అమ్మకాలు జరిగాయి. రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలుదారులకు చట్టబద్ధ హక్కులు బదిలీ అయ్యాయి.

దీని వల్ల ప్రతి ప్లాట్‌కు ఒక స్పష్టమైన యాజమాన్యం ఏర్పడింది. కొనుగోలు చేసిన వారు పన్నులు చెల్లించడం, రికార్డులు నిర్వహించడం వంటి చర్యల ద్వారా తమ హక్కులను బలపరిచారు. ఈ మొత్తం ప్రక్రియ చట్టపరంగా బలంగా నిలిచినందున యజమానుల వాదనకు ఇది ప్రధాన ఆధారంగా మారింది.

ఆక్రమణల ప్రభావం -- 2002 తర్వాత మారిన పరిస్థితులు

అనధికార ఆక్రమణలు ప్రారంభం

యజమానుల హక్కులపై ప్రభావం

వివాదానికి కారణమైన పరిణామాలు

2002 తర్వాత కొంతమంది ఈ భూములను ఆక్రమించడం ప్రారంభించారు. ఇది అసలైన యజమానులకు పెద్ద సవాలుగా మారింది. చట్టబద్ధంగా ఉన్న హక్కులు ఉన్నప్పటికీ, వాటిని వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ పరిస్థితి వివాదానికి దారితీసింది.

ఆక్రమణల వల్ల అనేక కుటుంబాలు తమ ఆస్తులపై పూర్తి హక్కులు వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాకుండా, మానసిక ఒత్తిడికి కూడా కారణమైంది. అందువల్ల యజమానులు ఇప్పుడు తమ హక్కులను తిరిగి సాధించేందుకు కట్టుబడి ఉన్నారు.

న్యాయపరమైన పోరాటం -- సరైన మార్గం

కోర్టు, అధికారుల ద్వారా పరిష్కారం

పత్రాల ఆధారంగా హక్కుల రుజువు

చట్టబద్ధ విధానాల అనుసరణ

ప్లాట్ యజమానులు ఇప్పుడు పూర్తిగా చట్టబద్ధ మార్గాన్నే అనుసరిస్తున్నారు. కోర్టుల ద్వారా, సంబంధిత అధికారుల ద్వారా తమ హక్కులను రుజువు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, పన్నుల రికార్డులు వంటి ఆధారాలు వారికి బలం ఇస్తున్నాయి.

మెసారా ఇన్ ఫ్రా మార్గదర్శకత్వంలో ఈ చర్యలు క్రమబద్ధంగా కొనసాగుతున్నాయి. ప్రతి అడుగు చట్టపరంగా బలంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధానం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు.

భవిష్యత్ దిశ -- న్యాయం సాధించే దారిలో

సమిష్టి కృషితో పరిష్కారం

ప్రభుత్వ జోక్యం అవసరం

యజమానుల ఆశలు

ప్రస్తుతం పరిస్థితులు చూస్తే, ప్లాట్ యజమానులు సరైన దిశలో ముందుకు సాగుతున్నారని స్పష్టంగా కనిపిస్తోంది. సమిష్టి కృషి, చట్టబద్ధ ఆధారాలు కలిసి వస్తే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుంది. ప్రభుత్వ పాత్ర కూడా ఈ సందర్భంలో కీలకంగా మారుతుంది.

యజమానులు తమ హక్కులను తిరిగి పొందాలనే ఆశతో ముందుకు సాగుతున్నారు. మెసారా ఇన్ ఫ్రా నాయకత్వం వారికి ఒక నమ్మకాన్ని ఇచ్చింది. ఈ ప్రయాణం విజయవంతమైతే ఇది భవిష్యత్తులో ఇలాంటి సమస్యలకు ఒక మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంది.

## కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌదరిని కలిసిన ఎంపీ హరీష్ బాలయోగి...



ఢిల్లీ లోని మంత్రి కార్యాలయంలో కేంద్ర విద్యాశాఖ సహాయ, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక శాఖ మంత్రి జయంత్ చౌదరి ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంట్ పరిధిలోని యువతకు విద్యా మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను మరింత బలోపేతం చేసే మార్గాలపై చర్చించారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి జయంత్ హామీ ఇచ్చినట్లు ఎంపీ హరీష్ తెలిపారు.

## తెలంగాణలో భూముల ధరలు పెంచేందుకు కసరత్తు.. మంత్రి పొంగులేటి కీలక ప్రకటన..



తెలంగాణలో భూముల ధరలు పెంచేందుకు కసరత్తు జరుగుతోందని, త్వరలో భూముల ధరలు పెంచుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాజాగా ఆయన నిర్వహించిన చిట్‌చాట్‌లో కీలక విషయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి భూముల ధరలు పెంచలేదన్నారు. ధరణి సమస్యలు భూభారతితో పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. భూముల రిజిస్ట్రేషన్ మ్యాప్ తో ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. మ్యాప్ తో కూడిన ఫస్ట్ రిజిస్ట్రేషన్ పాలేరులో జరుగుతుందన్నారు. రెవెన్యూలో కొత్త పాలసీ తేబోతున్నాం.. కసరత్తు జరుగుతుందని చెప్పారు. కేబినెట్ విస్తరణపై కూడా చర్చ ఉందని.. విడతల వారీగా జరుగుతుందని వెల్లడించారు.

“నామినేటెడ్ పోస్టుల భర్తీ త్వరలోనే ఉంటుంది. సమ్మర్ అయ్యాకే జడ్పీటీసీ -- ఎంపీటీసీ ఎన్నికలు జరగవచ్చు. అసైన్డ్ భూములపై ఎక్కువ కంప్లైంట్స్ ఉన్నాయి. వాటిని త్వరలో పరిష్కరిస్తాం. నాలుగు రకాల కంప్లైంట్స్ ను పరిష్కరించేందుకు అధికారులను ఇప్పటికే ఆదేశించాం. ఏ శాఖ ఎవరికి శాశ్వతం కాదు.. శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజం. అసెంబ్లీలో నాపై ప్రతిపక్షం దాడి చేసినప్పుడు మంత్రులు మద్దతుగా నిలిచారు. ప్రతిపక్షం ట్రాప్ లో నేను పడను. అందుకే ఎంత విమర్శించినా ఓపికగా ఉండి సమాధానం చెప్పా. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అక్రమ పనుల లిస్ట్ తయారు అవుతుంది. సరైన సమయంలో అన్నీ బయటకు వస్తాయి.” అని చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## జనార్ధనస్వామి వారిని దర్శించుకున్న కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్



ఆలమూరు (బీఎన్ఎస్)ఏప్రిల్ :18.నారద ప్రతిష్ఠితమైన, అత్యంత పురాతనమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని బండారు శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులు ఆయనకు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బండారు శ్రీనివాస్ కు ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు దుశ్శాలువ కప్పి సత్కరించారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం..



కడపజిల్లా(బిఎన్ఎస్) ఏప్రిల్ 18:రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలుగు తమ్ముళ్ల సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలు, అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.శుక్రవారం సిద్ధవటం మండలంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన,క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేసి, పార్టీ కార్యక్రమాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అలాగే పార్టీ కార్యక్రమాలను నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన శనివారపు మోహన్ రెడ్డిని అభినందించారు.

## అమలాపురంలో ప్రజాదర్బార్: 49 అర్జీల స్వీకరణ -- సత్వర పరిష్కారానికి ఎమ్మెల్యే ఆనందరావు హామీ



అమలాపురం(బిఎన్ఎస్) ఏప్రిల్ :18’ప్రజాదర్బార్’. బాధితుల సమస్యలకు సత్వర పరిష్కారం అమలాపురం శాసనసభ్యులు శ్రీ ఆనందరావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ప్రజాదర్బార్’ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొత్తం 49 అర్జీలను స్వీకరించారు. వీటిలో ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, డ్రైనేజీ సమస్యలు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ: “ప్రజలకు చేరువగా ఉండి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ఈ ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులకు పంపి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. అందిన 49 అర్జీలలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగింది. పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం పాలనా పరమైన అంశాలపై అధికారులతో చర్చిస్తున్న సమయంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వ్యక్తిగత వైద్యుల సలహాతో కార్యక్రమాలను రద్దు చేసుకున్న ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పలు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు.. శనివారం సాయంత్రం శస్త్రచికిత్స చేశారు. కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, దీర్ఘకాలం పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. పూర్తి స్వస్థత చేకూరేందుకు కాస్త ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

# బడుగువానిలంకలో రిలయన్స్ ఆధ్వర్యంలో రూ.63.80 కోట్లతో గ్రోయన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు భూమి పూజ...



ఆలమూరు.(బీఎన్ఎస్ )ఏప్రిల్:18 నదీ పాతానికి గురవుతున్న రైతుల భూముల పరిరక్షణ కోసం గ్రోయన్ల నిర్మాణంతో రక్షణ గట్లు పటిష్టపరిచే చర్యలు చేపడుతున్నామన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.బడుగువానిలంక గ్రామంలో గౌతమీ నదిలో రిలయన్స్ పైప్లైన్ ఇండియా లిమిటెడ్ రూ.63.80 కోట్లతో చేపట్టిన నాలుగు గ్రోయన్ల నిర్మాణానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగువానిలంక గ్రామంలో రిలయన్స్ కంపెనీ వారిచే పైప్లైన్ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, నదీ కోత నివారణ కోసం ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఐఐటి మద్రాస్ వారి చేత గ్రోయిన్ల డిజైన్లను పరిశీలింపచేసినట్లు తెలిపారు.

గోదావరి నది దాటుతున్న పైప్లైన్ ని దెబ్బతినకుండా ప్రతిష్టపరుచుకోవడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.నది వేగంగా ప్రవహించినపుడు రైతుల భూములు ఒడ్డులు విరిగిపోయి నదీపాతానికి గురవుతున్నాయని,గతంలో గట్టు నిర్మించినా పూర్తిగా నదీపాతాన్ని నివారించలేకపోయిందన్నారు.ఈ సమస్యపై మరింత లోతుగా ఆలోచించి నాలుగు గ్రోయిన్లను పొడవుగా గోదావరిలోకి నిర్మించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ తాళ్ళరేవు నుంచి మొదలుకొని గుజరాత్ వరకు వెళ్తుందన్నారు. గోదావరి వరద నీరు వేగంగా వచ్చినప్పుడు లంక భూములు దెబ్బతినడమే కాకుండా,ఈ పైప్ లైన్ సైతం దెబ్బతినే అవకాశం ఉందన్నారు.గోదావరి తీరంలో ఈ పైప్లైన్ దెబ్బతింటే మొత్తం గ్యాస్ సరఫరాయే ఆగిపోయే పరిస్థితి ఉందన్నారు. దీన్ని గమనించి వరదలు రాకముందే తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని,దాన్ని కాపాడుకోవడం కోసం అత్యవసరంగా ఈ పనులు ప్రారంభించాలని రిలయన్స్ సంస్థ వారు ఈ పనులు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. బడుగువానిలంకకు చెందిన రైతులు ఎప్పటినుంచో నదీకోతను నివారించాలని కోరుతున్నారని,దానికి తగ్గట్టుగా గ్రోయన్ల నిర్మాణం జరుగుతుందన్నారు.

. ఇప్పటి పనులు ఏమాత్రం రాజీ లేకుండా నాణ్యతతో కూడి, ఎక్కడ లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. రిలయన్స్ పైప్ లైన్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఈ పనులు చేపడుతూ ఉన్నందుకు వారికి అభినందిస్తున్నానన్నారు. రైతులందరికీ ఈ కార్యక్రమం ద్వారా మేలు జరుగుతుందన్నారు.

# విద్యుత్ స్టేషన్ కు శంకుస్థాపన



విజయనగరం పట్టణములో దీర్ఘకాలికంగా ఉన్న ఓల్టేజ్, విద్యుత్ అంతరాయం సమస్యలు పరిష్కరానికి నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాసు, ఎమ్మెల్యే అధితి గజపతిరాజు, ఎమ్మెల్సీ కావాలి గ్రీష్మ శంఖస్థాపన చేశారు.పట్టణ ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ ను అందించాలని లక్ష్యముతో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అధితి గజపతిరాజు వేణుగోపాలపురం వద్ద సుమారు ఎనిమిది ఎకరాలు లో 220/132/33 కె.వి. సామర్థ్యం గల నూతన విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమములో మంత్రి కొండపల్లి, ఎమ్మెల్సీ గ్రీష్మ, ఎమ్మెల్యే అధితి గజపతి రాజు ను ప్రశాంశించారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రచారములో నేను పాల్గొన్నప్పుడు అధితి గజపతి రాజు నియోజకవర్గం లో నాకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గములో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని. ఆ హామీ లో ఇది ఒక హామీ అని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి సుమారు రెండు వందలు కోట్లు నిధులు తీసుకు రావడం సాధారణ విష్యం కాదన్నారు. .

# గచ్చిబౌలిలో కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

## అధికారులకు వెంటనే చర్యల ఆదేశం వి. జగదీశ్వర్ గౌడ్.





గచ్చిబౌలి, టెలికాం నగర్ కాలనీ: (బిఎన్ఎస్ మీడియా): ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. స్థానికంగా ప్రజల నుంచి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాం నగర్ కాలనీలో అధికారులు, స్థానిక కాలనీ సభ్యులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారంలో సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ముల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు భరత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు సుస్మిత, గిరిజ, అమరావతి, అనురాధలు కూడా హాజరయ్యారు.

# మాధవనగర్‌లో ప్రణయ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం

## వైద్యులు సమాజానికి వెన్నెముకలు: మంత్రి దామోదర్ రాజనర్సింహా



గచ్చిబౌలి:(బిఎన్ఎస్ మీడియా): సమాజంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తూ ఆరోగ్యవంతమైన జీవన విధానానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వైద్యుల సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు.

మాతృశ్రీ నగర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "ప్రణయ చిల్డ్రన్స్ హాస్పిటల్"ను మంత్రి దామోదర్ రాజనర్సింహ, శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తదితరులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు మానవ సేవకు అంకితభావంతో పనిచేస్తూ సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, హేమంత్, సుదర్శన్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు

## SHE టీమ్స్ డీకాయ్ ఆపరేషన్లు -- 36 మంది అదుపులోకి



సైబరాబాద్ గచ్చిబౌలి:(బీఎన్ఎస్ మీడియా): మహిళా & శిశు భద్రత విభాగం ఆధ్వర్యంలో మహిళల భద్రత కోసం చేపట్టిన చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. ఏప్రిల్ 11 నుండి 17 వరకు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లలో గణనీయ పురోగతి సాధించినట్లు అధికారులు తెలిపారు.

ఈ కాలంలో SHE టీమ్స్ మొత్తం 116 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, ప్రజా ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తనకు పాల్పడిన 36 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 34 కేసులు నమోదు చేసి, మిగతా వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అదేవిధంగా మహిళల నుంచి వివిధ మార్గాల్లో వచ్చిన 18 ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించినట్లు వెల్లడించారు.

అంతేకాకుండా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) ఒక బాధితురాలిని రక్షించి, సంబంధిత కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేసింది. కుటుంబ వివాదాల పరిష్కారంలో భాగంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా 41 కుటుంబాలను మళ్లీ కలిపారు.

మహిళల భద్రతపై అవగాహన పెంచేందుకు SHE టీమ్స్, AHTU సంయుక్తంగా నగరంలోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. సుమారు 1846 మంది పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో మానవ అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "గివ్ టు గైన్" కార్యక్రమంలో భాగంగా మాధాపూర్‌లోని సేల్స్‌ఫోర్స్, జేఎల్ఎల్ ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ సంస్థల్లో మహిళల భద్రతపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. ప్రతి సెషన్‌లో 70–80 మంది ఉద్యోగులు పాల్గొని, భద్రతా సూచనలపై అవగాహన పొందారు.

ఈ కార్యక్రమాలను ఇన్స్పెక్టర్ హనుమాన్, సబ్ ఇన్స్పెక్టర్ అంబిక ఆధ్వర్యంలో నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ఎలాంటి సహాయం పొందాలి అనే అంశాలపై ప్రాక్టికల్ మార్గదర్శకాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమాలు మహిళల్లో ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు, భద్రతపై అవగాహనను మరింత బలోపేతం చేశాయని అధికారులు తెలిపారు. మహిళల భద్రత కోసం సమయానుకూలంగా ఫిర్యాదులు ఇవ్వడం, సమాజం సహకారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

# నేడు కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్న నేదురుమల్లి



ఉమ్మడి నెల్లూరు వెంకటగిరి (బిఎన్ఎస్): నేడు అనగా 19-04-2026వతేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్ లకు ,నేదురుమల్లి కుటుంభం అభిమానులకు అందుబాటులో ఉండనున్నారు అని వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచర్ అరెస్ట్

## సీసీటీవీ ఆధారాలతో నిందితుడి గుర్తింపు రెండు రోల్డ్ గోల్డ్ చైన్లు స్వాధీనం




మియాపూర్: (బిఎన్ఎస్ మీడియా): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి రెండు రోల్డ్ గోల్డ్ చైన్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొత్తకోట గోవిందరావు (28) నగరంలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు.

ఈ నెల 12వ తేదీ ఉదయం మియాపూర్‌లోని స్వస్తిక్ హాస్పిటల్ సమీపంలో మార్నింగ్ వాక్ ముగించుకుని ఇంటికి వస్తున్న ఓ వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్నాడు. మహిళ మెడలో ఉన్న మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యాడు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి, బైక్ నంబర్ ప్లేట్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. అనంతరం బోరబండలోని అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో మియాపూర్, అమీన్‌పూర్ ప్రాంతాల్లో కూడా నిందితుడు ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

# బ్లాక్‌మెయిలింగ్‌కు ప్రయత్నించొద్దు!.. ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. జలసంధిపై మాట మార్చడం ద్వారా తమను బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించొద్దని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్‌తో సంప్రదింపులు కొనసాగిస్తూనే ఉన్నామన్నారు. ఈ క్రమంలోనే జలసంధిని మళ్లీ మూసివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఏళ్లుగా ఇదే తంతు జరుగుతోందని.. కానీ, తమను బ్లాక్‌మెయిల్ చేయలేరని ట్రంప్ స్పష్టం చేశారు.

ఆ ప్రతిపాదనలు పరిశీలిస్తున్నాం – ఇరాన్

శాంతి చర్చలకు సంబంధించి అమెరికా పెట్టిన కొత్త ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ తెలిపింది. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ఆ ప్రతిపాదనలను తమకు అందజేసినట్లు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, ఎటువంటి ప్రతిపాదనలు ఉన్నాయనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. క్షేత్రస్థాయి వాస్తవాలకు అనుగుణంగా అమెరికా తన డిమాండ్లను మార్చుకోవాల్సి ఉంటుందని సెక్యూరిటీ కౌన్సిల్ సూచించింది. యుద్ధం పూర్తిగా ముగిసేవరకు హర్మూజ్ రాకపోకలపై పూర్తి నియంత్రణ కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

# జగద్గిరిగుట్టలో రౌడీపై పీడీ చట్టం అమలు

## హత్యలు, హత్యాయత్నాలతో భయాందోళనలు సృష్టించిన 'బాద్‌షా'కు కఠిన చర్యలు



హైదరాబాద్: (బిఎన్ఎస్ మీడియా): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు చెందిన కీర్తిప్రతిష్ఠలు కోల్పోయిన రౌడీ షీటర్ తనుగుండ్ల బాల షోరెడ్డి అలియాస్ బాద్‌షాపై పీడీ చట్టం అమలు చేశారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం, బాద్‌షా స్థానికంగా భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ కత్తులు పట్టుకుని తిరుగుతూ చిన్నచిన్న విషయాలపై ప్రజలతో గొడవలకు దిగేవాడు. ఎదిరించిన వారిపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేసి కత్తులతో పొడిచే ఘటనలు తరచుగా చోటుచేసుకున్నాయి.

2023 నుండి 2025 మధ్య కాలంలో అతను రెండు హత్యాయత్నాలు, ఒక దారుణ హత్యకు పాల్పడ్డాడు. ప్రతి ఘటన తర్వాత పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ బెయిల్‌పై విడుదలై మళ్లీ అదే నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు.

గత సంవత్సరం నవంబర్ 5న సాయంత్రం జగద్గిరిగుట్ట బస్ స్టాప్ వద్ద రోషన్ కుమార్ సింగ్ అనే వ్యక్తిపై బాద్‌షా తన అనుచరులతో కలిసి బహిరంగంగా దాడి చేశాడు. కత్తులతో విచక్షణారహితంగా పొడిచి అతన్ని హతమార్చారు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర భయం, ఉద్రిక్తత నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా శాంతి భద్రతలను కాపాడేందుకు అతడిపై పీడీ చట్టం అమలు చేసి జైలుకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

# పోలీసుల నిర్బంధం నుంచి ఉద్యమకారులను విడిపించిన కల్వకుంట్ల కవిత

- కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని కోరుతూ చలో సెక్రటేరియట్ చేపట్టిన తెలంగాణ ఉద్యమకారులు
- 600 మందికి పైగా ఉద్యమకారులను అరెస్ట్ చేసి వివిధ ఠాణాల్లో నిర్బంధించిన పోలీసులు
- మెహదీపట్నం పోలీస్ స్టేషన్ లో ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కల్వకుంట్ల కవిత
- ఉద్యమకారులను విడిచిపెట్టే వరకు అక్కడే ఉంటానని ఠాణాలో బైఠాయింపు
- ఉద్యమకారులను విడిపించుకొని బయటకు వచ్చిన జాగృతి అధ్యక్షురాలు




బిఎన్ఎస్,హైదరాబాద్ : పోలీసుల నిర్బంధంలో ఉన్న 600 మందికి పైగా తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు శనివారం చలో సెక్రటేరియట్ కు బయల్దేరారు. పోలీసులు వారిని అడ్డుకొని మెహదీపట్నం, నాంపల్లి, పంజాగుట్ట సహా వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఉద్యమకారులను అరెస్ట్ చేసిన సమాచారం అందుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం మధ్యాహ్నం హుటాహుటిన మెహదీపట్నం పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఠాణాలో పోలీసుల నిర్బంధంలో ఉన్న ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. అక్కడి నుంచే ఇతర పోలీస్ స్టేషన్లలో ఉన్న ఉద్యమకారులతో ఫోన్ లో మాట్లాడారు. అరెస్ట్ చేసిన వారందరినీ విడిచిపెట్టే వరకు తాను పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లేది లేదని అక్కడే బైఠాయించారు. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి అరెస్ట్ చేసిన ఉద్యమకారులందరినీ విడిపించారు. మెహదీపట్నం పోలీస్ స్టేషన్ నుంచి ఉద్యమకారులను వెంటబెట్టుకుని బయటకు వచ్చారు.

### హామీలు నెరవేర్చకుంటే ప్రజల్లో తిరగలేరు

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ లీడర్లు ప్రజల్లో తిరిగే పరిస్థితి ఉండదని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఆ పార్టీ నాయకులు బయట తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. వారికి ఇస్తామన్న భూమి, పెన్షన్ సహా ఇతర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా ఇంకా ఉద్యమకారులు తమ డిమాండ్ల సాధన కోసం చలో సెక్రటేరియట్ కు వెళ్లడం, పోలీసులు వారిని అరెస్ట్ చేసి నిర్బంధించే పరిస్థితి రావడం దురదృష్టమన్నారు. రాష్ట్ర సాధనలో ముందున్న ఉద్యమకారులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

### భూములు ఇవ్వకపోతే ఆక్రమించుకుంటాం

అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కవిత గుర్తు చేశారు. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లతో పాటు అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్న ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. అసెంబ్లీలో ఉద్యమకారుల కోసం బిల్లు పెడతామని చెప్పి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్లాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న ఉద్యమకారులకు వారి హక్కులను సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుంటే భూ పోరాటాలు చేసి భూమి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జాగృతి ఆధ్వర్యంలో భూ పోరాటాలు ప్రారంభించిందని.. మున్ముందు ఉద్యమకారులతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

## బాపు ఘాట్ వద్ద కొనసాగుతున్న 'కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష'



బిఎన్ఎస్ ,హైదరాబాద్/లంగర్ హౌస్: రైతుల ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారిన యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన "కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష" పదో రోజుకు చేరుకుంది. లంగర్ హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న ఈ నిరవధిక దీక్షకు మద్దతు వెల్లువలా కొనసాగుతోంది. ఈరోజు ఈ కార్యక్రమానికి నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. రైతుల నోరు కొట్టే ట్రేడ్ డీల్‌ను తక్షణమే రద్దు చేయాలని, కనీస మద్దతు ధరతో పాటు రైతులకు పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

దీక్షా స్థలిలో పెద్ద ఎత్తున చేరిన యువత, కాంగ్రెస్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాగేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతు సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని సత్యాగ్రహ దీక్షకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.

# నకిలీ ఫోన్ పే యాప్‌తో మోసాలు

## నిందితుడిని అరెస్ట్ చేసిన చాంద్రాయణగుట్ట పోలీసులు



బిఎన్ఎస్, చాంద్రాయణ గుట్ట: ఏటీఎంల వద్ద అమాయక డిపాజిటర్లను లక్ష్యంగా చేసుకుని, నకిలీ ఫోన్ పే అప్లికేషన్ ద్వారా నగదు కాజేస్తున్న అంతర్రాష్ట్ర కేటుగాడిని చాంద్రాయణగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 6వ తేదీ రాత్రి అబ్దుల్ నాసర్ అనే వ్యక్తి చాంద్రాయణగుట్ట ఎక్స్ రోడ్స్‌లోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో రూ. 10,000 డిపాజిట్ చేస్తుండగా, నిందితుడు అబ్దుల్లా ఒబైద్ అల్ కతేరి (25) అతడిని కలిశాడు. తన వద్ద నగదు లేదని, ఫోన్ పే ద్వారా రూ. 10,000 బదిలీ చేస్తానని నమ్మబలికి నాసర్ వద్ద నుండి నగదు తీసుకున్నాడు. అనంతరం ఒక నకిలీ ఫోన్ పే యాప్ ద్వారా నగదు పంపినట్లు తప్పుడు స్క్రీన్‌షాట్ చూపించి అక్కడి నుండి పరారయ్యాడు.

బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు చేపట్టి ఈ నెల 17న నిందితుడిని అదే ఏటీఎం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నకిలీ అప్లికేషన్ ఉపయోగించి ఇప్పటివరకు నలుగురు బాధితుల నుండి సుమారు రూ. 46,000 కాజేసినట్లు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి రూ. 10,000 నగదుతో పాటు నేరానికి ఉపయోగించిన రియల్‌మీ సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రజలు ఏటీఎంల వద్ద గుర్తు తెలియని వ్యక్తులతో ఇటువంటి నగదు లావాదేవీలు జరిపి మోసపోవద్దని ఏసీపీ ఈ సందర్భంగా సూచించారు.

# అత్తాపూర్‌లో 'హిందూ సమ్మేళనం' ఆహ్వాన పత్రిక విడుదల



బిఎన్ఎస్ ,అత్తాపూర్: హిందూ సమ్మేళన ఉత్సవ సమితి, అత్తాపూర్ ఆధ్వర్యంలో ఈ నెల 26న (ఆదివారం) నిర్వహించ తలపెట్టిన భారీ "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమం స్థానిక రాంబాగ్ లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమితి సభ్యులు ఆహ్వాన పత్రికలను ముందుగా స్వామివారి పాదాల చెంత ఉంచి, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమితి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఇలాంటి భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎప్పుడూ జరగలేదని, దీనిని ఒక చారిత్రాత్మక ఘట్టంగా మలచాలని పిలుపునిచ్చారు. కులాలకు, రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, పుర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

# భవన నిర్మాణ కార్మికునికి అండగా నిలిచిన జై స్వరాజ్ కార్మిక సంఘం



బిఎన్ఎస్ :భవనానికి రంగులు వేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడిన ఒక భవన నిర్మాణ కార్మికునికి జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ అండగా నిలిచింది. ఈరోజు హైదరాబాదులోని కార్ఖానా వాస్తవ్యుడు పెయింటర్ నాగరాజు పెయింటింగ్ వేస్తూ హైవీజూల మీది నుంచి కిందపడటంతో నడుము, కాలు పూర్తిగా ఫ్రాక్చర్ అయింది. నాగరాజు కుటుంబ సభ్యులు జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకులను ఆశ్రయించారు. జేఎస్టీయూసీ నాయకులు ఇంజ గణేష్, మంతపురం శ్రీనివాస్, సోమయ్య , పరుశురాం తదితరులు కార్మికున్ని ఉస్మానియా హాస్పిటల్ కలిసి వివరాలు తెలుసుకుని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదే విధంగా ఇంటి యజమానితో మాట్లాడి బాధితునికి న్యాయం చేయాలని కోరినట్లు జేఎస్టీయూసీ రాష్ట్ర నాయకుడు ఇంజ గణేష్ తెలిపారు.

# బీబీనగర్‌లో జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం

## పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు




బిఎన్ఎస్ ,బీబీనగర్: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో జనగణన మొదటి దశ శిక్షణ తరగతులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించి, ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా, తప్పులు లేకుండా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో కీలకమని పేర్కొన్నారు. సుమారు 50 మంది ఎనుమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు పాల్గొన్న ఈ తరగతుల్లో, క్షేత్రస్థాయిలో వారు అనుసరించాల్సిన పద్ధతులపై అధికారులకు అదనపు కలెక్టర్ పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ శిక్షణా శిబిరం శనివారంతో పాటు తిరిగి సోమవారం, మంగళవారం కూడా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీఓ, ఎంఈఓ మరియు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల హక్కులను విపక్షాలు కాలరాశాయి: లక్ష్మణ్



రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. " మోదీకి ఆదరణ పెరుగుతుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకున్నారు. మహిళలను చట్టసభలకు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం. డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు" అని లక్ష్మణ్ అన్నారు.




# సినిమా న్యూస్



## పెళ్లి పీటలు ఎక్కనున్న కళ్యాణి ప్రియదర్శన్..?





మలయాళ చిత్రపరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కళ్యాణి ప్రియదర్శన్, ప్రస్తుతం సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతున్నారు. దిగ్గజ దర్శకుడు ప్రియదర్శన్, సీనియర్ నటి లిజిల గారాల పట్టిగా వెండితెరకు పరిచయమైన ఈ భామ, అనతి కాలంలోనే తన సొంత ప్రతిభతో స్టార్ హోదాను దక్కించుకున్నారు. ముఖ్యంగా 'హృదయం' మూవీలో ఈమె పండించిన భావోద్వేగాలు ప్రేక్షకుల మనసు గెలుచుకున్నాయి. కేవలం సినిమాలతోనే కాకుండా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతోనూ కళ్యాణి తరచూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతుంటారు. కళ్యాణి ప్రియదర్శన్, మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ మధ్య ఏదో నడుస్తోందని, వీరిద్దరూ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారని గత కొంతకాలంగా మాలీవుడ్‌లో గట్టిగా వినిపిస్తోంది.

వీరిద్దరూ కలిసి నటించిన సినిమాల్లో వారి కెమిస్ట్రీ చూసిన అభిమానులు, ఈ రీల్ లైఫ్ జోడీ రియల్ లైఫ్‌లో కూడా ఒక్కటైతే బాగుంటుందని ఆశపడుతున్నారు. ఈ పెళ్లి పుకార్లకు తాజాగా కళ్యాణి తల్లి, నటి లిజి లక్ష్మి ఒకే ఒక్క కామెంట్‌తో చెక్ పెట్టారు. మలయాళీ పండుగ 'విషు' సందర్భంగా లిజి సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలను షేర్ చేయగా, ఒక నెటిజన్ "కళ్యాణి - ప్రణవ్ పెళ్లి కోం ఎదురుచూస్తున్నాం" అని నేరుగా ప్రశ్నించాడు. దీనిపై లిజి స్పందిస్తూ.. "అవన్నీ కేవలం అబద్ధపు వార్తలు మాత్రమే, అస్సలు నమ్మకండి" అని తేల్చి చెప్పారు. దీంతో ఈ స్టార్ కిడ్స్ పెళ్లిపై జరుగుతున్న ప్రచారమంతా వట్టిదేనని స్పష్టమైంది. ప్రస్తుతం కళ్యాణి తన కెరీర్‌లోని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, ప్రణవ్ తన విలక్షణమైన జీవనశైలితో ప్రయాణాలు చేస్తూ బిజీగా ఉన్నారు. వీరిద్దరూ మంచి స్నేహితులు మాత్రమేనని కుటుంబ సభ్యుల మాటలను బట్టి అర్థమవుతోంది.

## క్రేజీగా అనౌన్స్‌మెంట్ పోస్టర్!

### 'హాయ్ నాన్న' దర్శకుడితో విజయ్ దేవరకొండ




టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ఆసక్తికరమైన దశలో ఉన్నాడు. వరుసగా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తున్న విజయ్, ప్రస్తుతం 'రణబాలి', 'రౌడీ జనార్ధన్' చిత్రాల షూటింగ్స్‌తో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. అయితే, గత కొద్దిరోజులుగా 'హాయ్ నాన్న' ఫేమ్ దర్శకుడు శౌర్యువ్, విజయ్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతోందంటూ జరుగుతున్న ప్రచారానికి ఇప్పుడు తెరపడింది. ఈ ప్రాజెక్టుపై విజయ్ దేవరకొండ అధికారికంగా ప్రకటన చేస్తూ అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈ సినిమా సాధారణ యాక్షన్ డ్రామా కాదని, ఇందులో మైథలాజికల్ (పౌరాణిక) అంశాలు మిళితమై ఉన్నాయని సమాచారం. ఫిల్మ్ నగర్ వర్గాల టాక్ ప్రకారం, ఇది ఒక సోషియో ఫాంటసీ లేదా పౌరాణిక టచ్‌తో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్. విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియా పోస్ట్‌లో ఈ ప్రాజెక్ట్ గురించి చెబుతూ.. "శౌర్యువ్ అపరిమితమైన ఊహలకు ప్రతిరూపంగా ఈ సినిమా ఉండబోతోంది. ఒక అద్భుతమైన గ్లోబల్ టీమ్ ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తోంది.

ఈ సవాలుతో కూడిన పనిని చేపట్టిన మా బృందాన్ని చూసి గర్విస్తున్నాను. నా సర్వస్వాన్ని ఈ సినిమా కోసం ధారపోస్తాను" అని ఎంతో ఎమోషనల్‌గా రాసుకొచ్చాడు. సినిమా ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ఇప్పుడు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ పోస్టర్‌లో విజయ్ మూడు నాలుగు పవర్‌ఫుల్ బ్లాక్ డాగ్స్‌ను (నల్ల కుక్కలను) వెంటబెట్టుకుని నడుస్తుండగా, ఆయన వెనుక ఉన్న బృందం కత్తులు, బాణాలు, బల్లాలు వంటి యుద్ధ పరికరాలతో అత్యంత ఆగ్రహంతో కనిపిస్తున్నారు. ముఖ్యంగా "ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే" అనే క్యాప్షన్ సినిమాలోని లోతైన కథను, విజయ్ పాత్రలోని ఇంటెన్సిటీని తెలియజేస్తోంది. ఒకప్పుడు ప్రేమగా ఉన్న వ్యక్తి, ఇంతటి ఆగ్రహంతో యుద్ధానికి ఎందుకు సిద్ధమయ్యాడనే ఆసక్తిని ఈ పోస్టర్ రేకెత్తిస్తోంది.వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హాయ్ నాన్న', 'ఖుషి', ది గర్ల్ ఫ్రెండ్ వంటి సినిమాలకు అదిరిపోయే సంగీతాన్ని అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. శౌర్యువ్ మేకింగ్ స్టైల్,విజయ్ దేవరకొండ మాస్ ఇమేజ్ కలిస్తే థియేటర్లలో రచ్చ ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.

## సత్య 'జెట్లీ' విడుదల తేదీ వచ్చేసింది




ప్రముఖ కమెడియన్ సత్య ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రం 'జెట్లీ'. తాజాగా ఈ మూవీ బృందం ఈ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 1వ తేదీన విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో సత్యతో పాటు వెన్నెల కిషోర్ కూడా కనిపించడం విశేషం.ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడంతో సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. దీంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి విజయాన్ని సాధిస్తుందో అనే ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.దర్శకుడు రితీష్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రియా సింఘా హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే అజయ్, హర్ష చెముడు, కబీర్ దుహన్ సింగ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## పాపం 'స్లమ్ డాగ్'

### బయ్యర్లు లేక ఆగిపోయిన సినిమా!



ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ డైరెక్టర్స్‌లో పూరి జగన్నాథ్ కూడా ఒకరు. ఎన్నో అద్భుతమైన కథలతో ఎంతో మంది హీరోలకు బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చిన పూరి పరిస్థితి ఇప్పుడు దారుణంగా ఉందనే చెప్పాలి. గత కొద్ది ఏళ్లుగా ఆయన నుంచి వచ్చే సినిమాలు వరుస పరాజయాలు కావడంతో ఈ డైరెక్టర్ మార్క్ మొత్తం పడిపోయింది. దీంతో ఆయన సినిమా అంటేనే బయ్యర్లు భయపడే స్టేజ్‌కు వచ్చేసింది. ఈ క్రమంలోనే ఆయన ప్రజెంట్ ప్రాజెక్టు 'స్లమ్ డాగ్'కు అదే పరిస్థితి ఏర్పడినట్లు సినీ వర్గాల నుంచి టాక్. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి హీరో నటిస్తున్న ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

విజయ్ సేతుపతి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయగా రెస్పాన్స్ బాగానే వచ్చింది. అయితే ఈ సినిమా షూటింగ్ పూర్తై కూడా రిలీజ్‌కు నోచుకోవడం లేదు. ఈ మూవీని కొనుగోలు చేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ఎవరు ముందుకు రావడం లేదట. అంతే కాకుండా నాన్-థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేయడానికి ఏ ఓటీటీ ప్లాట్‌ఫామ్ కూడా ఆసక్తి చూపకపోవడంతో, దాని విడుదల అనిశ్చితిలోకి జారింది. అయితే ఈ సినిమాపై మాత్రం పూరి జగన్నాథ్‌తో పాటు ఆయన అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ మూవీతో అయినా తన ఫేవరెట్ డైరెక్టర్ మంచి కమ్ బ్యాక్ ఇవ్వాలని ఆశిస్తున్న ఫ్యాన్స్‌కు ఇది బిగ్ అనే చెప్పుకోవచ్చు.